శ్లో॥ మర్కటేశ మహోత్సాహ దుష్టగ్రహనివారణ। శత్రూన్సంహర మాం రక్షశ్రియం దాపయ మే ప్రభో॥

# శ్రీ హనుమద్వ్రతము



మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

## వ్రత విధానము - కావలసిన ద్రవ్యములు

హనుమంతుని జన్మనక్షత్రము పూర్వభాద్ర మంగళవారం వైశాఖ బ.దశమి పై తిథివార నక్షత్రాది పర్వదినాలలో ఈ వ్రతాన్ని ఆచరించాలి.

హనుమంతుడు పంపాతీరమున విహరించువాడు కాన ఈ వ్రతమును పంపాతీరముననే కావింపవలెను. అది అందరకు అసాధ్యము కాన పంపాతీరమునకు బదులు పంపాకలశము నేర్పాటు చేసి దానిని ఆరాధించ వలెను. ప్రక్కన హనుమద్వ్రత మాచరించినచో హనుమంతుడు యనుగ్రహించును. పంపాతీరమున వ్రతమాచరింప జాలనివారు గంగా, గోదావరి, కృష్ణానదీత్యాది పుణ్యనదుల తీరమున గాని, గోశాల, తులసీవనము, పర్వతాగ్రము, అశ్వత్థాది పుణ్యవృక్ష ముల సమీపమునగాని, అదియు సమకూడనివారు స్వగృహ, దేవాలయ, వసతి గృహాదులందైనను వ్రతమాచరింప నగును.

పీఠము, పట్టువస్త్రములు, కలశములు, కొబ్బరికాయలు,పండ్లు షోడశోపచార ద్రవ్యములు, హనుత్ప్రతిమ, లేదా యంత్రం, పద మూడు ముళ్లుగల తోరమువంటి వాని నన్నింటిని సిద్ధము చేసికొన వలెను. శుచియై స్నాన సంధ్యాదులాచరించి వ్రతమునకు సంకల్పింప వలెను.

# హనుమంతుని మహిమ

ఆంజనేయుడు సర్వదేవతా స్వరూపుడు. శీఘ్రఫలప్రదాత, శక్తిని, బుద్ధిని, కీర్తిని, వర్చస్సును, ధనమును, సౌందర్యమును, ప్రసాదించుటయే కాక భూత, ప్రేత, పిశాచ, బ్రహ్మరాక్షస, భేతాళ, శాకినీ, డాకినీ మొదలగు దుష్టగ్రహముల నన్నింటిని బారద్రోలగలడు. అతనికి మించినదేవుడు లేడు. అతడు తలను వంచునది శ్రీరాముని సన్నిధానమునను, శ్రీరామనామముకడను, మైరావణ సంహార సమయమున చివరకు కాళికాదేవిని కూడ బాదివదిలినాడు. శీఘ్ర ఫలప్రదాత, అతని నమ్మి కొనిన నెరవేరని పని యనునది యుండదు. స్మరణమాత్ర సంతుష్టుడు, శీఘ్రఫలప్రదాత, ధర్మమూర్తి, బ్రహ్మచారి, శ్రీరాముని కత్యంత ప్రియ భక్తుడు, అతడు నెరవేర్చని కార్యములేదు. రోగభయము, సర్పభయము, శత్రుభయము, గ్రహభయము, ప్రయోగ భయము కలిగినపుడు హనుమంతుని స్మరించుకొనవలెను. నట్టిభయము కలవారు "హనుమాన్ చాలీసా" నిరంతరమును పఠింప వలయును. భయము తీరిపోవును. వానిలో శక్తికలవారు హనుమద్వ్రతము చేయవలయును.

ఒకానొక భక్తుని రక్షించు విషయమున శివుడు వానిని రక్షింతు ననెను. విష్ణువు చంపెద ననెను. అతడు రాక్షస భక్తుడు. వారిద్దరును పందెములు వేసికొనిరి. విష్ణువు చంపగలిగినచో శివడాతనికి దాసుడగు నట్లు శివుడా రాక్షసుని రక్షిపంగలిగినచో విష్ణువు శివునకు దాసుడగు నట్లును ప్రతిజ్ఞ లొనర్చుకొనిరి. విష్ణువా రాక్షసుని జంపెను. అప్పుడు శివుడు ప్రతి కల్పమునకు వచ్చు రామావతారమున దాసాంజనేయుడనై సేవింతుననెను.

తారకాసురుడు బలవంతుడు. అతడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి శివవీర్యమున బుట్టినవాని చేత జత్తుననెను. అప్పుడు దాక్షాయణి అగ్నిప్రవేశము చేయుటచే శివుడు పెండ్లి చేసుకొనననెను. అతనికి పెండ్లియే లేకున్న పుత్రుడు కలుగుటెట్లు! అందువలననే అతడిట్టి

# పంపాష్టోత్తర శతనామపూజా

ఓం ఓంకారరూపిణ్యై నమః
ఓం అజరాయై నమః
ఓం అమృతశ్రవాయై నమః
ఓం అత్యుదారాయై నమః
ఓం అమృతాయై నమః
ఓం అమలాయై నమః
ఓం అనాథ వత్సలాయై నమః
ఓం అభీష్టార్థసిద్ధిదాయై నమః
ఓం ఆనందవర్ధన్యై నమః
ఓం అణిమాది గుణాధారాయైనమః
ఓం అనంతతీర్థాయై నమః
ఓం అమృతోదకాయై నమః
ఓం అనంతమహిమాయై నమః
ఓం ఆనందామృతదాయిన్యైనమః
ఓం ఇష్టదాత్ర్యై నమః
ఓం ఇష్టాపూర్త ఫలప్రదాయైనమః
ఓం ఋషిబృందస్తుతాయై నమః
ఓం ఋతంభరాయై నమః
ఓం ఋక్షమార్గవహాయై నమః
ఓం ఐశ్వర్యరూపాయైనమః 20
ఓం ఓషధి క్షేత్రాయై నమః
ఓం కమలిన్యై నమః
ఓం కాంత్యై నమః
ఓం కామధేనవే నమః
ఓం కర్మబంధవిభేదిన్యై నమః
ఓం కరుణార్ద్రాయై నమః
ఓం కల్యాణ్యై నమః
ఓం కలికల్మషనాశిన్యై నమః
ఓం కాంతాయై నమః
ఓం కమనీయజ్వాలాయైనమః30
ఓం కదంబకుసుమప్రియాయైనమః
ఓం గంగాయై నమః
ఓం గంధవత్యై నమః
ఓం గుణమయ్యై నమః
ఓం చంద్రికాయై నమః
ఓం చంచలాయై నమః
ఓం చారుచంపకమాలాధార్యైనమః
ఓం జగద్ధితాయై నమః
ఓం జగదానందజనన్యై నమః
ఓం జలజాయై నమః 40
ఓం జలజేక్షణాయై నమః
ఓం జయంత్యై నమః
ఓం తుష్టిదాయై నమః
ఓం తుష్టిరూపిణ్యై నమః
ఓం తీర్థమాత్రే నమః
ఓం తపోమయాయై నమః
ఓం తపోరూపాయై నమః
ఓం దుగ్ధాంబువాహిన్యైనమః
ఓం ఉదానశీలాయై నమః
ఓం పుణ్యప్రదాయై నమః 50
ఓం పద్మాలయాయై నమః
ఓం పాపఘ్న్యై నమః
ఓం పరమానందనిష్యందాయైనమః
ఓం పూతాయై నమః

ఓం పద్మమాలిన్యై నమః
ఓం బ్రహ్మవిద్యాయై నమః
ఓం బుద్ధివైభవవర్ధిన్యై నమః
ఓం వృషాయై నమః
ఓం మహానందాయై నమః
ఓం మహాపుణ్యాయైనమః 60
ఓం మునిస్తుతాయై నమః
ఓం మోహహంత్ర్యై నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహాభాగ్యజనాశ్రితాయైనమః
ఓం మణిమాణిక్యభూషణాయైనమః
ఓం ముక్తాయై నమః
ఓం మహామంగళ మంగళాయైనమః
ఓం యోగసిద్ధిప్రదాయై నమః
ఓం రమణీయతరంగిణ్యై నమః
ఓం రుచిరాయై నమః70
ఓం రాజహంసాయై నమః
ఓం రమణీయరేఖాయై నమః
ఓం రూపలావణ్యశేవధయేనమః
ఓం లోలత్కల్లోలమాలికాయైనమః
ఓం లోకలోచనచంద్రికాయైనమః
ఓం లఘువేగాయై నమః
ఓం లలితాయై నమః
ఓం శీతలాయై నమః
ఓం అమృతవాహిన్యై నమః
ఓం శోభావత్యై నమః80
ఓం శివదాయై నమః
ఓం శివాయై నమః
ఓం శుభావర్తాయై నమః
ఓం శాంతాయై నమః
ఓం శాలి శోభాఢ్యాయై నమః
ఓం షడ్గుణైశ్వర్య సంపన్నాయైనమః
ఓం సుప్రభాయై నమః
ఓం సర్వదుఃఖఘ్న్యై నమః
ఓం సర్వవ్యాధిమహౌషధయేనమః
ఓం సంపదే నమః90
ఓం తరంగిణ్యై నమః
ఓం స్తుత్యాయై నమః
ఓం శుభగాయై నమః
ఓం సౌఖ్యాయై నమః
ఓం సుధాజలాయై నమః
ఓం సీతాయైనమః
ఓం సౌభాగ్యాయై నమః
ఓం సుందర్యై నమః
ఓం సంధ్యాయై నమః
ఓం సర్వసారసమన్వితాయైనమః
ఓం సూక్ష్మాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం స్వాహాయై నమః
ఓం సిద్ధయే నమః
ఓం హేలాయై నమః
ఓం క్షేమదాయై నమః
ఓం క్షుద్రవిద్రావిణ్యై నమః
ఓం క్షమాయై నమః

శ్రీ పంపానదీదేవ్యైనమః అష్టోత్తర శతనామావళి పూజాం సమర్ప యామి.

# శ్రీ హనుమద్వ్రత కథ

పూర్వకాలమందు శౌనకాది మహామునులు గంగాతీరము నందు శ్రీ మహాలక్ష్మీపతి అయిన శ్రీమహావిష్ణువుకు నమస్కరించి భాగవతోత్తముడు పురాణ ప్రవచనం చెప్పేవాడు అయిన సూత మహామునికి అందరు భక్తిశ్రద్ధలతో నమస్కరించి వ్రతమందు ఆసక్తి కలవారై ఈవిధంగా పలికి నారు. ఓ సూతమహామునీ శ్రీమహావిష్ణువు కథను వివరించు అనేక వ్రతములు మాకు చెప్పినావు. అయినూ ఇంకా కుతూహలముతో అడుగుచున్నాము మాకు ఇప్పుడు మరియొక వ్రతము నీద్వారా వినాలని మాకు అనిపించుచున్నది. చెప్పవల్సి నదిగా కోరినారు.

సూతమహాముని ఈ విధంగా చెప్పసాగారు. ఓమునులారా పరమ పవిత్రమైనది నాలుగు వర్ణములు వారు ఆచరించదగినది, అతి రహస్య మైనది ఈ లోకంలో చాలా మంగళకరమైనది ఆయువు, ఆరోగ్యం, భోగభాగ్యములను పుత్రపౌత్రులను ప్రసాదించేది విద్యా ప్రదం అయిన శ్రేష్ఠమైన వ్రతం చెప్పెదను వినమనిరి.

ఒకప్పుడు దయాస్వరూపుడు అయిన వ్యాసభగవానుడు తన శిష్యులతో కూడి ద్వైతవనమునకు ధర్మరాజును చూడాలని కాంక్షతో వచ్చిరి. అద్వైతవనంగా అతి సుందరంగా, సుమనోహరంగా కోకిలల తోను నెమళ్ళు మొదలగువాటితో ఉన్నది.

ఇంకా ఆ ద్వైతవనంలో వేదములు అధ్యయనం చేసే వేదజ్ఞు లతో వారి పుత్రపౌత్రులతో మనోహరంగా ఉన్నది. శాస్త్రవ్యాఖ్యా నము, వేదఘోషతో కూడియున్నది. మహాభాగవతం గానముతో ఆ ద్వైతవనం సుందర శోభాయమానంగా ఉన్నది. నిత్యం అన్న దానముతో మరింత శోభాయమానంగా ఉన్నది.

తన సోదరులతోను, భార్యతో కూడిన ధర్మరాజు వ్యాసుడిని చూచెను.

ఆ ధర్మరాజు కూడా వ్యాసభగవానుడు ఆగమన శుభవార్త తెలిసికొని చాలాదూరం సోదరులతోపాటు వెళ్ళి స్వాగతం పలికి ప్రశాంత మగు తన గృహమునకు తీసికొనివచ్చి సేవచేసెను.

వేదవ్యాస మహర్షి ధర్మరాజు మరియు ధర్మరాజు సోదరులు యోగక్షేమములుఅడిగి, అర్జునుడు పాశుపత అస్త్రము సంపాదించి నాడా అని అడిగి ఈ హనుమద్వ్రత కథ చెప్పనారంభించెను.

ధర్మరాజా అత్యంత సంప్రదాయమైనది. చాలా రహస్యమైన వ్రతం ఒకటి ఉన్నది. చెప్పెదను వినమనెను. ఈ వ్రతం ఆచరించి నచో తిరిగి నీయొక్క రాజ్యం తిరిగి లభించునని చెప్పెను. ధర్మరాజు వ్యాసభగవానుని ఓ మహామునీ ఆ వ్రతం పేరు ఏమిటి; ఆవ్రత మాహాత్మ్యం చెప్పవల్సినదిగా కోరెను. ఈ వ్రతమునకు దేవత తెలుపమనెను. ఇంకా ఈ వ్రతవిధానం, ఏ మాసంనందు ఆచరిం చాలి పూర్వము ఎవరు ఈ వ్రతము ఆచరించి శుభఫలితాలు పొందెరో చెప్పమనెను. ఆవ్రతం వెంటనే ఫలితమిచ్చిన దైనచో ఇప్పుడే ఆచరిస్తాను అనిపల్కెను. సహోదరులతోకూడి చాలా దుఃఖ సమయంలో ఉన్ననాకు మీవంటి ఆదరముచూపించు బంధువులు లేరు అని ధర్మరాజు వ్యాసునితో గౌరవముతో పలికెను.

వ్యాసుడు ధర్మరాజు పలికిన మాటలకు సంతసించి హనుమం తుని మనస్సు పలుమార్లు స్మరించి ఈ విధంగా చెప్పసాగెను.

ఓ ధర్మరాజా! ఈ వ్రతంపేరు హనుమద్వ్రతము దాని ఉచ్ఛరించుటచేతనే సందేహం లేకుండా కార్యసిద్ధి అగును. ఇంకా ఈ వ్రతమహాత్మ్యము ఇట్లు చెప్పసాగెను. దుష్టగ్రహములు పారద్రోలు నది, మహాజ్వరములలను కూడ పోగొట్టునది. కోరిన కోర్కెలు తీర్చునది ఈ వ్రతము. పూర్వం ద్రౌపది శ్రీకృష్ణపరమాత్ముని ప్రార్థించుటరే ఈ విశిష్ట వ్రతం ఆమెకు తెలిపెను. దాని ప్రభావంవల్ల నీకు సర్వసంపదలు లభించినాయి అని చెప్పెను.

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Sri+Hanumadvratamu](http://kinige.com/book/Sri+Hanumadvratamu)

* * *